

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

11 సెప్టెంబర్ 2025 పేజీలు : 08




### ఏపీ పీజీ సెట్ - 2025 అడ్మిషన్లకు

## నోటిఫికేషన్ విడుదల

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఏపియస్సి హెచ్ఈ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలల్లో పీజీ కోర్సులలో ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వియస్‌యూ) అడ్మిషన్స్ డైరెక్టర్ ఎం.హనుమారెడ్డి విద్యార్థులకు వివరాలు అందించారు. అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా ఈనెల 8 నుంచి 15 వరకు వెబ్ కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్ జరగనుంది. ఆన్‌లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ 9 నుంచి 16వ తేదీ వరకు ఉంటుంది. వెబ్ ఆప్షన్లు 12 నుంచి 17 వరకు పొందుపరచుకోవాలి. సీటు కేటాయింపును 20వ తేదీన ప్రకటించనున్నారు. విద్యార్థులు కేటాయించిన కళాశాలలకు సెప్టెంబర్ 22 నుంచి 24 మధ్య హాజరు కావాల్సి ఉంటుంది. విఎస్‌యు ప్రధాన కళాశాల, కావలి క్యాంపస్‌లో అందుబాటులో -మిగతా 2లో

### మంత్రి ఆనంను కలిసిన

## ఏపీ ఈడబ్ల్యూఐ డైరెక్టర్ అబ్బూరి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్‌గా నియామకమైన సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని తాడేపల్లి మంత్రి కార్యాలయంలో అబ్బూరి రమేష్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. టీడీపీలో సామాన్య కార్యకర్త నుండి రాష్ట్రస్థాయి పదవి వరించినందుకు అబ్బూరి రమేష్ నాయుడును మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ హోదాలో ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని మంత్రి రమేష్‌కు సూచించారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని రమేష్ నాయుడు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 2024 ఎన్నికల -మిగతా 2లో

### టీడీపీలోకి చేరిన

## మిట్టపాలెం గ్రామస్తులు

#### పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :**

మండలంలోని దొరువులపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని మిట్టపాలెం గ్రామస్తులు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో స్థానిక సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు మునుకూరు మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 22 కుటుంబాలు టిడిపిలో చేరగా ఎమ్మెల్యే సోమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన కుటుంబాలను ఎమ్మెల్యే సోమిరెడ్డి అభినందించారు. చేరిక విషయంలో కృషి చేసిన అధికార పార్టీ నాయకులు మునుకూరును ప్రశంసించారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు -మిగతా 2లో




### త్వరలో రాష్ట్రానికి

## 1050 ఎలక్ట్రికల్ బస్సులు

#### ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :**



త్వరలో రాష్ట్రానికి 1,050 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోను జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డితో కలిసి సందర్శించారు. అధికారులు, యూనియన్ నాయకులు ఆయనకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. స్త్రీశక్తి పథకం అమలు తీరు ఎలా ఉంది, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా ఎలాంటి చర్యలు చేపట్టాలి.. తదితర అంశాలపై డిపోలను సందర్శించడం జరుగుతుందన్నారు. గతంలో -మిగతా 2లో




### రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న

## కూటమి ప్రభుత్వం

#### అన్నదాత పోరు సక్సెస్‌కు ధన్యవాదాలు - మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక విధానం అవలంభిస్తుందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. బుధవారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అన్నదాత పోరు కార్యక్రమం విజయవంతమైందని పేర్కొన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కందుకూరు నియోజకవర్గంతో సహా, అన్ని నియోజకవర్గాలలో అన్నదాత పోరుకు అపూర్వ స్పందన లభించిందన్నారు. అన్నదాత పోరు కార్యక్రమానికి నెల్లూరు, కావలి, ఆత్మకూరు, -మిగతా 2లో

# గిరిజన బాలికల వసతి గృహాన్ని సందర్శించిన న్యాయమూర్తి వాణి

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కే.వాణి బుధవారం దర్గా మిట్టలోని గిరిజన బాలుర వసతిగృహం, బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. అలాగే అక్కడ పిల్లలకు భోజన వసతులు ఉండేందుకు బెడ్స్ బాత్రూమ్స్ అన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వాణి మాట్లాడుతూ.. వసతి గృహంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటు న్నా, వెంటనే జిల్లా న్యాయ సేవా సదన్‌కు ఫిర్యాదు చేయవచ్చని, తద్వారా రక్షణ పొందాలని, ఎలాంటి సమస్య తలెత్తిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు.



అలాగే నేటి బాలలే రేపటి పౌరులనీ పిల్లలకు ఆధార్ కార్డు లేకపోయినా, బర్త్ సర్టిఫికెట్స్ లేక పోయినా, లోక్ అదాలత్‌లో తెలిపితే జిల్లా జడ్జి ద్వారా పైఅధికారులతో మాట్లాడి మీకు అందేట ట్లు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, తదితరులు పాల్గొన్నారు. న్యాయమూర్తి తమ వసతి గృహాన్ని సందర్శించడం గిరిజన బాలబాలికలు సంతోషం వ్యక్తం చేశారు.

### కలికి శ్రీహరి రెడ్డి ప్రేరణతో

# నగర్‌లో నేత్రదానం



**కావలి, మేజర్‌న్యూస్ :**

కావలి పట్టణం గాయత్రి నగర్‌కి చెందిన కుండా అయ్యల రెడ్డి (75) బుధవారం ఉదయం వారి స్వగృహంలో మరణించారు. వీరి నేత్రాలను ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, మహేశ్వర రెడ్డి ప్రేరణతో అభయం సేవా సంస్థ నిర్వాహకులు, రెడ్‌క్రాస్ నేత్రదాన విభాగం కన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి ప్రోత్సాహంతో కుటుంబ సభ్యులు నేత్రదానం చేశారు. కుమార్తె బద్వేలి అజయ లక్ష్మి అంగీకారంతో అయ్యల రెడ్డి కార్నియాలను ఎల్వి ప్రసాద్ 'ఐ' హాస్పిటల్ టెక్నీషియన్ సునీల్ సేకరించారు. అజయలక్ష్మికి అభయం నిర్వాహకులు ఇలింద్ర వంశీకృష్ణ నేత్రదానం ప్రశంసాపత్రం అందజేశారు. గత వారం రోజులలో 5 మంది నేత్రదానం చేయడం పట్ల కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు. నేత్రదాన ఉద్యమానికి సహకరిస్తున్న వాసవి క్లబ్ వనిత లెజెండ్స్ దుగ్గిశెట్టి హేమలత, అనుమాల శెట్టి కామాక్షిలకు ధన్యవాదాలు తెలిపారు.

### అధిక యూరియా వినియోగంతో

# పర్యావరణం కలుషితం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రైతులు వరి పంటలో అధికంగా యూరియా వినియోగం చేయడం వల్ల భూగర్భ జలాలు తోపాటు పర్యావరణం కలుషితం అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేశారు. బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పిడతా పోలూరు గ్రామం నందు అధిక యూరియా వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు జరిగింది. డిపిఎం రాజ్‌కుమార్, స్థానిక అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి, వ్యవసాయ సహాయకులు శ్రీనివాసులు, రైతులతో పాటు అధికార పార్టీ నాయకులు దండు శ్రీనివాసులు, పార్లపల్లి శ్రీనివాసులు రెడ్డి, కొండారెడ్డి పెంచలయ్య, గ్రామస్తులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు సమగ్రంగా క్షేత్రస్థాయిలో అధిక యూరియా వినియోగంపై అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కూటమి ప్రభుత్వం

*(మొదటి పేజీ తరువాయి)*

గూడూరు, సూళ్లూరుపేట, కందుకూరు రెవిన్యూ డివిజన్లలో పెద్ద ఎత్తున రైతులు పోటెత్తడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా నిరసన తెలిపే హక్కు ఉందని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షాలు ప్రజల పక్షాన నిలబడి ప్రజల సంక్షేమం కోసం నిరసనలు చేస్తారని, కూటమి ప్రభుత్వం మొదటిసారిగా జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాలను అడ్డుకోవాలని పోలీసులను ఉసిగొలిపి ప్రజలు రాకుండా నిలువరించే ప్రయత్నం చేసిందన్నారు. అన్నదాత పోరు కార్యక్రమంలో కూడా పోలీసులను ఉపయోగించి రైతులను, ప్రజలను కార్యక్రమంలో పాల్గొనకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా రైతులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలివచ్చి, అరచేతిని అడ్డుపెట్టి సూర్యోదయాన్ని అడ్డుకోలేరని కూటమి ప్రభుత్వానికి స్పష్టమైన సంకేతాన్నిచ్చారని తెలిపారు. పోలీసులను ప్రయోగించి ప్రజలను అడ్డుకోవడంతో ప్రభుత్వంపై ప్రజల్లో మరింత నిరసన వెలువెత్తుతుందని చెప్పారు. అన్నదాత పోరు కార్యక్రమం విజయవంతం కాకూడదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, రైతులను హౌస్ అరెస్టులు చేశారని వివరించారు. అన్నదాత పోరు కార్యక్రమంలో పోలీసులు ఉత్సాహం చూపించారని పేర్కొన్నారు. అర్ధరాత్రి సమయంలో నోటీసులు పంపించి, షరతులు అనుసరించాలని పోలీసులు చెప్పడం హాస్యాస్పదం అన్నారు. 15 మంది కంటే ఎక్కువ పాల్గొనకూడదని, పాల్గొనే 15 మంది కూడా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకూడదని, 5 మందికి మాత్రమే కలెక్టర్ వద్దకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చారని చెప్పారు. ప్రాణాంతకమైన ఆయుధాలు తీసుకొని వెళ్లకూడదని, చెప్పిన సమయానికే కార్యక్రమాన్ని మొదలుపెట్టి, ముగించాలని అనేక షరతులు పెట్టారని పేర్కొన్నారు. మీడియా ముందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే కేసులు నమోదు చేస్తామని గొంతు నొక్కేందుకు అవసరమైన అన్ని షరతులు విధించి, అధికారులు అనుమతులు ఇచ్చారన్నారు. పోలీసులు నిర్వర్తించాల్సిన విధులను విస్మరించి, శాంతిభద్రతలను గాలికి వదిలేసి ప్రజలను అణగతొక్కే కొద్దీ ప్రజా వ్యతిరేకత ఎక్కువవుతుందని తెలిపారు. యూరియా విషయంలో కూటమి నేతలు చిలుక కొట్టుడు ఆపి, రైతుల గురించి ఆలోచన చెయ్యమంటే, ప్రభుత్వంలోని కూటమి నేతలకు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదన్నారు. 50 శాతం కంటే ఎక్కువగా ప్రైవేట్ వారికి యూరియా ఎందుకు వ్యవసాయ శాఖ మంత్రి ఇచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మేరగ మురళీ, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నల్లపురెడ్డి రజిత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి చేరిన మిట్టపాలెం గ్రామస్తులు

*(మొదటి పేజీ తరువాయి)*

మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిపాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. జరగనున్న ఎన్నికల్లో పార్టీ కోసం పని చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పీజీ సెట్ - 2025 అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల

*(మొదటి పేజీ తరువాయి)*

ఉన్న కోర్సులు, ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలో ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎంపిఎడ్, ఎంఏ తెలుగు, ఎంఎస్‌డబ్ల్యూ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఎం.కాం (బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్), సైన్సెస్ విభాగంలో ఎంఎస్సి. అనలిటికల్ కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ, మెరైన్ బయాలజీ, మైక్రోబయాలజీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఆయిల్ అండ్ ఫ్యాట్స్ టెక్నాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, ఎంఎడ్. (ఎస్.ఎఫ్), అదనంగా ఎంఏ ఎకనామిక్స్, ఎంకాం. (కామర్స్), ఎంఎస్సి బోటనీ, కంప్యూటర్ సైన్స్, మాథమేటిక్స్, జూలజీ వంటి కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు రిజిస్ట్రేషన్, కౌన్సెలింగ్ విధానం కోసం అధికారిక వెబ్‌సైట్ తప్పనిసరిగా సందర్శించాల్సి ఉంటుంది. cets.apsche.ap.gov.in, vsu.ac.in అదే సమయంలో ఎంఎస్సి మెరైన్ బయాలజీ కోర్సులో చేరే విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహం ప్రకటించారు. మెరిట్ ఆధారంగా ఎంపికయ్యే 15 మంది విద్యార్థులకు సంవత్సరానికి 10 నెలల పాటు నెలకు 10 వేల చొప్పున ఫెలోషిప్ ఇవ్వనున్నట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ హనుమారెడ్డి తెలిపారు.

### మంత్రి ఆనంను కలిసిన

## ఏపీ-ఈడబ్ల్యుఐ డైరెక్టర్ అబ్బూరి

*(మొదటి పేజీ తరువాయి)*

సమయంలో అబ్బూరి రమేష్ నాయుడు మండలంలోని పార్టీ కార్యకర్తలను మండల నేతలను ఏకతాటిపైకి తెచ్చి ఆనం రామనారాయణ రెడ్డి విజయానికి క్రియాశీలకంగా వ్యవహరించారు. అలాగే టిడిపిలో సామాన్య కార్యకర్తగా తమ ప్రస్థానాన్ని మొదలుపెట్టిన అబ్బూరి రమేష్ నాయుడు.. మండలంలో అంచలంచెలుగా ఎదిగారు. గత 13 సంవత్సరాల నుండి ఏఎస్ పేట టిడిపి మండల కన్వీనర్‌గా ఎనలేని సేవలందిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో కూడా మండలంలో టిడిపి క్యాడర్‌ను అబ్బూరి కాపాడుకుంటూ వచ్చారు. ప్రస్తుతం రాష్ట్రస్థాయి పదవి తనకు వచ్చే విధంగా కృషి చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి అబ్బూరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఆనంను కలిసిన వారిలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు పులిమి సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఖాదర్ బాషా, అబ్బీపురం సర్పంచ్ మాధవ రెడ్డి, అనిల్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## త్వరలో రాష్ట్రానికి 1050 ఎలక్ట్రిక్ బస్సులు

*(మొదటి పేజీ తరువాయి)*

ఆర్టీసీ బస్సుల్లో 40 శాతం మహిళలు, 60 శాతం పురుషులు ప్రయాణించేవా రన్నారు. ప్రస్తుతం మహిళా ప్రయాణికులు 65 శాతానికి చేరారన్నారు. గతంలో 68 నుంచి 70 శాతం వరకు అక్యుపెన్సీ ఉండగా, ప్రస్తుతం 60 డిపోల్లో 100, కొన్ని డిపోల్లో 187 శాతానికి పెరిగిందన్నారు. అక్యుపెన్సీ పెరిగినా టిక్కెట్ రూపంలో సంస్థకు ఆదాయం రాదని, ప్రభుత్వమే సంస్థకు ఆదాయం సమకూరుస్తుందన్నారు. స్త్రీశక్తి పథకం నిర్వహణ పక్క రాష్ట్రాల్లో కంటే మన రాష్ట్రంలో బాగుందని, అక్కడలా మనకు కుస్తీలు, కొట్లాటలు లేవన్నారు. పథకం సజావుగా సాగుతోందని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్టీసీ సిబ్బంది సైతం ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకుని సంస్థకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఎలక్ట్రిక్ బస్సులతోపాటు మరో 1,500 బస్సులు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచిస్తున్నారన్నారు. ఆ బస్సులన్నీ వస్తే రద్దీని తట్టుకోవడంతోపాటు పాత బస్సులను తొలగించడం జరుగుతుందన్నారు. మహిళా ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఆర్టీసీ బస్టాండ్లలో మరుగుదొడ్లు, తాగునీరు వసతులు అదనంగా కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అనంతరం డిపో ఆవరణలో నిర్వహించిన సమావేశంలో సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేసి ఆదర్శ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈడీ జోన్-సి నాగేంద్ర, ఈడీవో అప్పలరాజు, ఆర్ఎం షమీమ్, డిప్యూటీ సీటీఎం రమేష్, బీజేపీ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రైతులు ప్రస్తుత సీజన్లో సాగు చేసే పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడును పొందాలని మండల వ్యవసాయ అధికారి ఏ.వాసు తెలిపారు. బుధవారం మండలంలోని గుండె మడగల రైతు సేవ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతు సమస్యలను తీర్చేందుకని పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. లాభసాటి వ్యవసాయంపై శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు రైతులను చైతన్యం చేయడం ద్వారా లాభసాటి దిగుబడి పొందవచ్చు వారానికి నాలుగు గ్రామాల చొప్పున మంగళ బుధవారం రైతులతో సమావేశాలు నిర్వహించి వారికి కలిగిన సందేహాలను నివృత్తి చేసేందుకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లయితే అలాగే ఆ గ్రామాలలో వరి పొలాలను పరిశీలించి సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడాలన్నారు పెట్టుబడి ఖర్చులు తగ్గించి మేలైన దిగుబడులు సాధించడం తోపాటు సాంకేతిక సాగు పద్ధతులు ప్రకృతి వ్యవసాయ విధానాలు అధిక దిగుబడును అనుసరించే మార్గాలు వెలుగు ఆధారిత ఉత్పత్తుల ప్రోత్సాహం డ్రోన్ల వినియోగం జరుగుతుందన్నారు. రైతులు యూరియాకు బదులుగానాన్ యూరియా ఉత్పత్తులను వాడాలన్నారు. వ్యవసాయ అధికారుల సిఫారసుల మేరకు ఎరువుల వాడకం వలన భూముల ఆరోగ్యవంతమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ మేఘన గాలి నరసింహ నాయుడు రైతులు తదితరులు ఉన్నారు.

# 21వ డివిజన్ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం, చింతరెడ్డిపాళెంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసం నందు 21వ డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్క వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని తెలియజేశారు. అలాగే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 21వ డివిజన్ ఇన్‌చార్జ్‌గా రజినిని నియమించడం జరిగింది. మన నియోజకవర్గంలో ప్రతి ఒక్క నాయకుడు మరియు ప్రతి కార్యకర్త మన కోసం మన పార్టీ కోసం పార్టీ బలోపేతానికి కచ్చితంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర జోనల్ మహిళా అధ్యక్షురాలు, 21వ డివిజన్ కార్పొరేటర్ మొయిళ్ల గౌరీ, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్, 21వ డివిజన్ ముఖ్య నాయకులు మొయిళ్ల సురేష్ రెడ్డి, రాజారెడ్డి , సతీష్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి, రాజశేఖర్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు రమాదేవి, పబ్లిక్ సిటీ వింగ్ అధ్యక్షుడు వినోద్ రెడ్డి, 21వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంకేతికవిద్య బోధనతోపాటు యువతకు ఉద్యోగాల కల్పన లక్ష్యం






## జాబ్‌మేళాలో ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రకాష్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తమ సంస్థద్వారా విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడం తోపాటు యువతకు ఉద్యోగావకాశాలు లక్ష్యంగా కృషి సాగిస్తున్నామని ఆత్మకూరులోని బిఎస్ఆర్ ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రకాష్ బీగాల పేర్కొన్నారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో ఐటిఐ కాలేజిలో పెద్దఎత్తున జాబ్‌మేళా నిర్వహించారు. సంగం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ మురళీ ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ప్రకాష్‌బీగాల కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈజాబ్‌మేళాలో మల్టీనేషనల్ కంపెనీలు గ్రీన్‌టెక్, బ్లూస్టార్, టివిఎస్ గ్రూప్, ఎలక్ట్రోస్టీల్, గోల్డ్‌ఫీల్డ్స్, యమహా, మారుతీసుజ్‌కి, కిస్సాన్‌క్రాఫ్ట్, డ్రోన్ టెక్నాలజి తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఐటిఐ, డిప్లమా, బిటెక్, డిగ్రీ, ఎంబిఏ చదివిన విద్యార్థులు అభ్యర్థులుగా పాల్గొన్నారు. శ్రీసిటి, హైదరాబాదు, బెంగుళూరులకు చెందిన కంపెనీల ప్రతినిధులు అభ్యర్థులను ఇంటర్వ్యు చేశారు. రెండు రోజుల్లో ఎంపికైన వారి జాబితాను వెల్లడిస్తామని వారు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఐటిఐ ప్రిన్సిపాల్, జాబ్‌మేళా కోఆర్డినేటర్ ప్రకాష్‌బీగాల మాట్లాడుతూ ప్రతిఏటా తమ కాలేజిలో జాబ్‌మేళాను పెద్ద ఎత్తున నిర్వహించి అనేకమందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామన్నారు. నేటి ఆధునికసాంకేతిక యుగంకు అనుగుణంగా తమ కాలేజిలో ఐటిఐలో వివిద కోర్సుల్లో ఉత్తమ విద్యాబోధన గావిస్తూ నాణ్యమైన, నైపుణ్యాలతో కూడిన విద్య అందిస్తున్నామని, దాంతోపాటు తరచూ జాబ్‌మేళాలు నిర్వహించి పలువురు నిరుద్యోగయువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుంటామని ప్రకాష్ పేర్కొన్నారు. నేడు ఇంటర్వ్యులు కూడా లభించడం కష్టతరంగా ఉన్న పరిస్థితుల్లో తాము పలు కంపెనీలను రప్పించి ఇక్కడే ఉద్యోగాలకు ఎంపికలు జరిగేలా జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ అవకాశాలను నిరుద్యోగయువత సద్వినియోగం చేసుకుంటుండడం అత్యంత సంతృప్తి ఇస్తుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ సిబ్బంది నాపా సుధీర్, కృష్ణయ్య, బాదుల్లా, సుష్మీన్, శోభ, 52మంది నిరుద్యోగయువత తదితరులు పాల్గొన్నారు.

## ములుమూడి, కొమ్మరపూడి గ్రామాలలో

# పొలం పిలుస్తుంది



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని ములుమూడి, కొమ్మరపూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది, అధిక యూరియా వాడటం వలన కలిగే అనర్ధాలు గురించి సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.వి నాగమోహన్ మాట్లాడుతూ.. రైతులు యూరియాను తగిన మోతాదులోనే వేసుకోవాలని అధిక యూరియా వాడటం వలన పంటలు చీడపీడలు ఎక్కువై రైతులు ఎక్కువగా నష్టపోవాల్సి ఉంటుంది అని ఎకరాకి 110 కేజీలు మాత్రమే యూరియా వాడుకోవాలని తెలియజేసినారు. ప్రతి రైతు పచ్చి రొట్టె ఎరువులు వేసుకోవాలని, పీడీఎంఎస్ కిట్స్ కూడా పచ్చి రొట్ట  ఎరువులకు ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్‌వి నాగమోహన్ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి గాంధీ వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆనంను ఆహ్వానించిన వైసీపీ ఎస్సీ విభాగ కమిటీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 12వ తేదీన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ బాబు ఆధ్వర్యంలో జరగబోతున్న ఎస్సీ విభాగ నెల్లూరు జిల్లా స్థాయి సమావేశానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి 12వ తేదీ సమావేశంకి ఆహ్వానించిన ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు, కోవూరు నియోజవర్గ ఎస్సీ విభాగ అధ్యక్షులు అనపల్లి ఉదయ్ భాస్కర్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు తోగురు జాషువా, నెల్లూరు నగర నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నవకోటి రాహుల్, ఎస్సీ విభాగ నాయకులు బాలాజీ,మధు తదితరులు పాల్గొన్నారు.

## పార్కులో సదుపాయాలు మెరుగు పరచండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక 24వ డివిజన్ కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంతంలో పర్యటించారు. డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదులను ప్రత్యక్షంగా పరిశీలించిన కమిషనర్ శాశ్వత పరిష్కారం అందించమని అధికారులను ఆదేశించారు. స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ పార్కును తనిఖీ చేసి క్రీడా పరికరాలు, ఆట వస్తువులు, మౌలిక సదుపాయాలను మెరుగుపరచమని అధికారులను సూచించారు. డివిజన్ పరిధిలో అవసరమైన ప్రాంతాలలో రోడ్లు, డ్రైను కాలువల నిర్మాణాలకు ప్రణాళికలను రూపొందించాలని కమిషనర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అరవ శ్రీనివాసులు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఈఈ శేషగిరిరావు, ఏఈ అర్చిత, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో ఆర్డీఓ అనూష

● ప్రజలు లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ ? ● మా ఊర్లో మైనింగ్ లీజులు వద్దంటూ ఆవేధన




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని ఊటుకూరు పంచాయతీ పరిధిలో కొన్నాళ్లుగా నిర్వహిస్తున్న ఎం/ఎస్ వెంకటకృష్ణ మైనింగ్ కంపెనీ పర్యావరణ అనుమతులపై రెన్యువల్ కోసం యాజమాన్యం మైనింగ్ శాఖకు దరఖాస్తు చేసింది. అయితే బుధవారం రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. సైదాపురం మండల ఊటుకూరు రెవెన్యూ పంచాయతీ సమీపంలో సర్వే నంబర్ 359-1 పార్ట్‌లో ఓపెన్ మైనింగ్ పద్ధతుల్లో 24 476 హెక్టార్లలో కోర్జ/ఫేల్స్పార్ మైనింగ్ 65 142 టన్నుల్లో సాలిన సంవత్సరానికి మైనింగ్ ప్రాజెక్ట్ గురించి బుధవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల మధ్యలో పర్యావరణ కాలుష్య ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఆర్డీవో అనూష, కాలుష్య నియంత్రణ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు స్థానిక ప్రజలతో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ ప్రజా అభిప్రాయ సేకరణకు పర్యావరణవేత్తలు ఎన్జీవోలు నాయకులు, సైదాపురం ఎస్ఐ కాంతి కుమార్ పాల్గొన్నారు. అయితే అభిప్రాయ సేకరణలో స్థానికులు లేకపోవడం కలవరం రేపింది. మైనింగ్ లలో పనిచేసేటువంటి రోజువారి కూలీలు తీసుకువచ్చి స్థానికులుగా ఉన్నట్టు చూపెట్టి ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధమైనట్లు గ్రామ ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరిచారు. మాకు ఇక ఏ మైనింగ్ వ్యవస్థ రెన్యువల్ చేయకూడదని మాకు పంట పొలాలు దెబ్బతింటున్నాయని కనీసం సెంటు పొలం లేని కటిక దరిద్ర పరిస్థితుల్లో ఉన్నటువంటి ప్రజలకు ప్రభుత్వమే దారి చూపెట్టాలని ఈ యొక్క మైనింగ్ ప్రయత్నంలో మైనింగ్ యజమానులు ఈ మైనింగ్‌ను సొంతం చేసుకొనుటకు వివిధ ప్రయత్నాలు చేస్తున్నారని ఎలాగైనా మైనింగ్‌ను సొంతం చేసుకునేటకు ప్రజాభిప్రాయ సేకరణలో బయట నుండి వచ్చే రోజువారి కూలీలను తీసుకువచ్చి స్థానికులుగా చూపించి ప్రజాభిప్రాయ సేకరణలో చేస్తున్నారని గ్రామ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఊటుకూరు గ్రామ ప్రజలు సైదాపురం తహసిల్దార్ కార్యాలయానికి వెంకటకృష్ణ మా యొక్క మైనింగ్‌పై పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం గ్రామ ప్రజలు వెంకటకృష్ణ మైనింగ్‌పై పలుమార్లు అర్జీలు సమర్పించామని అయినప్పటికీ కొంతమంది ఆలోచనల తో మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ గతంలో జరిగిన సంఘటనలను తహసిల్దార్ సుభద్రకు వివరించారు.

**ప్రజా వ్యతిరేకత :** సైదాపురం మండలం, ఉటుకూరు గ్రామంలో ఎం/ఎస్ వెంకటకృష్ణ మైనింగ్ కంపెనీ లీజు రద్దయిన భూములను దళితులు, పేదలతో కలసి భూ అక్రమణ చేసి ఎర్ర జెండాను పాటి చెట్టు పుట్టాను తొలగించి చదును చేశారు. ఆ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డీపీ పోలయ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు గడుస్తున్న పేదలకు ఒక్క ఎకరం భూమిని పంచకుండా ప్రభుత్వ భూములను పరిశ్రమల పేరుతో వేల ఎకరాలను బడా కార్పోరేట్ శక్తులకు అప్పగించడం దారుణమన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం భూ పంపిణీ కార్యక్రమమును చేపట్టి భూమిలేని నిరుపేదలకు భూమిని పంపిణీ చేయాలనీ ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉటుకూరు గ్రామములో ఎం/ఎస్ వెంకటకృష్ణ మైనింగ్ కంపెనీకి గ్రామ సర్వే నెం. 20,25-1,359, తురిమెర్ల గ్రామ సర్వే నెం. 460, 461లలో 178.సెంట్లు భూమిని ప్రభుత్వం మైనింగ్ లీజుకు మంజూరు చేసియున్నారు. సదరు మైనింగ్ లీజు గడువు తేది.15.08.2023 నాటికి ముగిసినది అన్నారు. సదరు సర్వే నెంబర్ 359/2లో 50 ఎకరాలలో భూమిలో దళితులు భూమిని ఆక్రమించి చెట్టు పుట్ట తొలగించే క్రమములో మైనింగ్ మాఫియా పోలీసు ద్వారా నిలిపే ప్రయత్నం చేసి దళితులను భూమిలోనికి వెళ్ళనివ్వకుండా భయభ్రాంతులకు గురి చేసిన దళితులు వారిని లెక్కచెయ్యకుండా భూ అక్రమణ మాత్రం కొనసాగించారు. తక్షణమే తహశీల్దారు వారు స్పందించి మైనింగు లీజు రద్దైన భూములను పరిశీలించి దళితులకు వ్యవసాయం చేసుకొనుటకు అవకాశం కల్పించి వారికి యాజమాన్య హక్కు కల్పించాలని అయన కోరారు. అలగే ఉటుకూరు గ్రామంలో భూస్వాముల ఆక్రమణలో గల ప్రభుత్వ, బంజర, మిగులు, పోరంబోకు భూములను ఆక్రమణలనుండి తొలగించి భూమి లేని నిరుపేదలకు భూమిని పంచి పట్టాలు ఇవ్వాలని అయన డిమాండ్ చేశారు. అలాగే పేదలు సాగుచేస్తున్న ప్రభుత్వ భూములకు భూపంపిణీ కార్యక్రంలో పట్టాలు మంజూరు చేయాలనీ ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సైదాపురం తహసిల్దార్ సుభద్రకు ఉద్యమ నాయకులు స్థానిక గ్రామ ప్రజలు తమ ఆవేదన తెలియజేశారు.

## సురక్ష, జీవనజ్యోతి, అటల్ బీమా యోజనపై అవగాహన




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండల పరిధిలోని సౌత్‌మోపూర్ గ్రామం నందు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి భీమా యోజ, అటల్ బీమా యోజన పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న పథకాలను అవగాహన కల్పించేందుకు ఇలాంటి సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే సురక్ష బీమా యోజన పథకం ఏడాదికి 20రూపాయలు, జీవన్ జ్యోతి భీమా యోజన పథకానికి 436 రూపాయలు ఏడాదికి చెల్లిస్తే సహజ మరణానికి రెండు లక్షల రూపాయలు పొందవచ్చును తెలిపారు. అలాగే ఇప్పటి వరకు గృహ నిర్మాణాలు, వాహనాలు, ఉన్నత విద్య, విదేశ విద్య కోసం రుణాలు పొందవచ్చు నని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ ఏజీఎం నాగరాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మణిశంకర్, ఆర్‌బిఐ మేనేజర్ మహానీ, సౌత్ మోపూర్ కెనరా బ్యాంక్ మేనేజర్ శివ కుమార్, వెలుగు ప్రాజెక్ట్ ఏపిఎం రోస్ మేరీ, ఇతర బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## సందడిగా వీఎస్‌యూలో ప్రీ రిపబ్లిక్ డే సెలెక్షన్స్




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరు లోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బుధ వారం ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్-2025 యూనివర్సిటీ లెవెల్ సెలెక్షన్స్ నిర్వహించారు. ఈ సెలెక్షన్స్‌ను స్టేట్ లైజానింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుధాకర్, స్టేట్ యూత్ ఆఫీసర్ ఆర్.సైదా నాయక్ పర్యవేక్షించారు. విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నుండి దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సెలెక్షన్ ప్రక్రియలో విద్యార్థుల ప్రతిభ, పాటవం, సాంస్కృతిక ప్రవీణ్యం, డ్రిల్లులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఒక పురుషుడు, ఒక మహిళను ఎంపిక చేసి వచ్చే నెలలో గుజరాత్‌లో జరగబోయే ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌కు పంపనున్నట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం అప్పారావు, యూనివర్సిటీ సచివులు డాక్టర్ కె.సునీతలు డాక్టర్ సుధాకర్, సైదా నాయక్‌లను సన్మానించి అభినందనలు తెలిపారు. సెలెక్షన్ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బీవీ సుబ్బారెడ్డి పర్యవేక్షించగా, ఎన్ఎస్ఎస్ సిబ్బంది వెంకట్ దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధితచిన్నారులకు న్యాయం చేయాలి

● జాతీయ బీసీ సంఘం ఐక్యవేదిక



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గతనెల 29న ఉదయగిరి మండలం ఆపసముద్రం గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా జరిగిన బాణాసంచా పేలుళ్ల సంఘటనలో గాయపడిన 9 చిన్నారులకు న్యాయం చేయాలని జాతీయ బీసీ సంఘం ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఐక్యవేదిక నాయకులు అప్పసముద్రం గ్రామంలోని బాధితులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఒక్కొక్కరికి రెండు లక్షలు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చిన్నారులో ఐదుగురు బాలికలు ఉండటంతో భవిష్యత్‌లో వారికి ఆటంకలు ఎదురైతయని ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెచ్చి ఒక్కొక్కరికి పది లక్షలు చొప్పున ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, గ్రామంలో బెల్ట్ షాపు తీసివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ బిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వితపు లలిత రామ్ యాదవ్, జిల్లా జాతీయ బీసీ అధ్యక్షులు సమాధి శ్రీనివాసులు, జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ రావులపల్లి వెంకటజ్యోతి పలువురు పాల్గొన్నారు.

## ఈ స్థలంలో మట్టి తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు : కమిషనర్ వై.ఓ నందన్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థకు చెందిన సర్వేనెంబర్ 2954/4, సర్వేపల్లి బిట్-2 గ్రామం, వెంకటాచలం మండలం ప్రాంతంలోని 20 ఎకరాల స్థలంలో మట్టి తవ్వకాలు జరిపితే మునిసిపల్ కార్పొరేషన్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ వై.ఓ నందన్ బుధవారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. నెల్లూరు నగర పాలక సంస్థకు చెందిన ఆ స్థలంలో ఎవరైనా మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లయితే 0861-2356177, 9849663926 ఫోన్ నెంబర్లకు తెలియజేసి సహకరించాలని కమిషనర్ కోరారు.

# కోర్టు కేసుల మాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

- ఈనెల 13న నేషనల్ లోక్ అదాలత్
- కమిషనర్ వై.ఓ నందన్




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్నులు, తాగునీటి కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, ట్రేడ్ లైసెన్సు పన్నుల బకాయిదారులు, అనధికార నిర్మాణాలు లేదా అనుమతులను అతిక్రమించి చేపట్టిన నిర్మాణ యజమానులపై క్రిమినల్ చర్యలకు న్యాయస్థానాల ద్వారా దాఖలు చేసిన కేసులను మాఫీ చేసుకునేందుకు కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో బుధవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కమిషనర్ మాట్లాడారు. నగరపాలక సంస్థకు చెల్లించవలసిన పన్ను బకాయిదారులు 1500 మందిపై క్రిమినల్ కేసులు నమోదుకు ముందు ప్రీ లిటికేషన్ ద్వారా నోటీసులు జారీ చేసి ఉన్నారని, వారంతా నెల్లూరు జిల్లా ప్రధాన న్యాయస్థానంలో ఈనెల 13 వ తేదీన శనివారం నిర్వహించనున్న నేషనల్ లోక్ అదాలత్‌కు హాజరై బకాయల మొత్తాలను చెల్లించి కేసులను మాఫీ చేయించుకోవాలని కమిషనర్ సూచించారు. జిల్లా ప్రధాన న్యాయస్థానం ప్రాంగణంలో ఆరోజు ఏర్పాటు చేసే ఎన్ఎంసీ పన్నుల వసూలు కేంద్రంలో చెల్లింపులు జరపవచ్చని, బకాయిలను సహా చెల్లించని వారిపై మూడు సంవత్సరాల వరకు కారాగార శిక్ష విధించేందుకు చట్టం అనుమతిస్తుందని కమిషనర్ తెలియజేశారు. సుప్రీం కోర్టు వారి ఆదేశాల మేరకు ప్రతి 3 నెలలకు నేషనల్ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తారని, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రతి శనివారం జిల్లా ప్రధాన న్యాయస్థానంలో లోక్ అదాలత్‌ను నిర్వహిస్తారని కమిషనర్ తెలిపారు. సాధారణ బకాయిదారులు కాకుండా భారీ మొత్తంలో మొండి బకాయిలు ఉన్నవారినుంచి పన్నులను వసూలు చేసేందుకు క్రమం తప్పకుండా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా చట్టపరమైన చర్యలను తీసుకుంటామని కమిషనర్ తెలియజేశారు. ఈ సమావేశంలో మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వేలూరు రంగారావు పాల్గొన్నారు.

# ఆచార్య సుజా ఎస్.నాయర్‌కు వైస్‌చాన్సలర్ అభినందనలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్సిటీ ఎంబీఏ విభాగ అధ్యాపకురాలు, డీన్ (ఆర్ అండ్ డి) ఆచార్య సుజా ఎస్.నాయర్ రాష్ట్రస్థాయి 'బెస్ట్ టీచర్ అవార్డు' అందుకున్న సందర్భంగా, బుధవారం విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆమెను సన్మానించి అభినందించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఆచార్య సుజా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆచార్య సుజా ఎస్.నాయర్ బోధనలో అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఆమె పరిశోధనలో నిబద్ధత, సమాజం పట్ల బాధ్యతాయుతమైన ధోరణి విశ్వవిద్యాలయానికి గౌరవాన్ని తెచ్చాయి. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని గుర్తింపులు సాధించాలని కోరుకుంటున్నానన్నారు. అలాగే రిజిస్ట్రార్ డా. కె.సునీత మాట్లాడుతూ.. ఆచార్య సుజా ఎస్. నాయర్ విశ్వవిద్యాలయానికి విద్యా రంగంలోనే కాకుండా పరిశోధన, ఆవిష్కరణల్లోనూ విశిష్ట సేవలు అందిస్తున్నారు. విద్యార్థులకు మార్గదర్శకురాలిగా, సహచర అధ్యాపకులకు ప్రేరణగా నిలుస్తున్నారు. ఈ అవార్డు ఆమె ప్రతిభకు నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, విభాగాధిపతులు, డైరెక్టర్లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని ఆచార్య సుజా ఎస్. నాయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# సొసైటీ డైరెక్టర్ గా గని ప్రమాణస్వీకారం




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు సొసైటీ డైరెక్టర్‌గా గని శ్రీనివాస నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు ముందుగా తన నివాసం నుండి బాణాసంచా మోతల నడుమ పాత బస్టాండ్ సెంటర్ వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకున్నారు అక్కడినుండి మండలంలోని తెలుగుదేశం ముఖ్య నేతలు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా సొసైటీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు సొసైటీ సీఈవో మేకల రమణయ్య డైరెక్టర్గా శ్రీనివాసులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శ్రీనివాసులు నాయుడు ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ డైరెక్టర్ గని శ్రీనివాసులు నాయుడు మాట్లాడు తూ.. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తమపై నమ్మకంతో రైతు సమస్యలను పరిష్కరించి వారికి చేదోడు వాదోడుగా ఉండేందుకు తమకు ఈ బాధ్యతను అప్పగించారని ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పదవికి వన్నె తెస్తామని అలాగే పార్టీ అభివృద్ధితో పాటు రైతుల శ్రేయస్సుకు కృషి చేస్తామని తెలిపారు ఈ పదవి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపట్టాలని చూసినప్పటికీ ఎమ్మెల్యే సూచనల మేరకు డబ్బును వృధా చేయకుండా రైతులకు రైతులకు సేవ చేసినప్పుడే తనకు అసలైన సంతృప్తి ఉంటుందని తెలపడంతో ఈ కార్యక్రమాన్ని ఆయన సూచన మేరకే జరిపించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు మాజీ ఎంపీటీసీ సభ్యులు గురజాల వెంకటరమణయ్య సర్పంచ్ ఎన్ సుజనా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వై రామచంద్ర రెడ్డి గణపురం సుదర్శన్‌రెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, డాక్టర్ మాశిలామణి ఎమ్మెస్ నాయుడు కెవిస్ నాయుడు, వై.శ్రీనివాసులు నాయుడు, నూతలపాటి జయలక్ష్మి యాకశిరి భవాని తిరుపతి ఆచారి ఆరికొండ శ్రీనివాసులు దాట్ల రమేష్ దేగ మధుయాదవ్, బందారు సత్యనారాయణ కమతం శ్రీనివాసులు ఇమ్రాన్ పాములపాటి మాల్యాద్రి దొరస్వామి నాయుడు వసంతరావు చెరుకూరి వెంకటేశ్వర్లు ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి సన్మానం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పడమటినాయుడుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసి బదిలీపై వెళ్లిన మాగంటి సుబ్బయ్యను బుధవారం పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, సహచర ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఉన్నత వ్యక్తిత్వం ఉత్తమ ఉపాధ్యాయుడిగా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి వారు చేసిన సేవలను ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామయ్య, ఉపాధ్యాయులు దొంతు రత్నయ్య, నరసా రెడ్డి, కర్యావుల రమణయ్య, విజయభాస్కర్ రెడ్డి, తోక వెంగయ్య, వెంకటేశ్వర్లు, రాజేంద్ర కుమార్, వెంకటరెడ్డి, యలగాల శ్రీనివాసులు, నాగేశ్వర రెడ్డి, అబ్దుల్ మునాఫ్, వెంకటసుబ్బయ్య, మున్ని, గ్రామానికి చెందిన కొండారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌పీబీవీడీ డిగ్రీ కాలేజ విద్యార్థులు విజయభేరి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ మొదటి సంవత్సరం 2 సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో పొదలకూరు పట్టణం బాలాజీ నగర్‌లోని సాయి విద్యానికేతన్ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఎస్‌పీబీవీడీ డిగ్రీ కాలేజి విద్యార్థిని ఎ.వాసంతిలక్ష్మి, బీకాం (సీఏ) గ్రూప్ నందు 9.41 గ్రేడ్ పాయింట్లతో పొదలకూరు మండల ప్రథమ స్థానాన్ని ఎస్.కామేశ్వరి, బీకాం (సీఏ) నందు 9.4 పాయింట్లతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కే.చందన, బీకాం (సీఏ)నందు 9.01 పాయింట్లు సాధించారు. ఈ సందర్భంగా ఎస్‌వీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి. వెంకటేశ్వర్లు, మేనేజింగ్ డైరెక్టర్ టి.నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి కాలేజికి మంచి పేరు తెచ్చే విధంగా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన అంకినపల్లి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శకావత్‌ను బుధవారం ఢిల్లీలో మాజీ ఎఫ్సీఐ డైరెక్టర్ సీనియర్ నాయకులు అంకినపల్లి ఓబుల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు మండలంలోని నీలగిరి పర్వతంపై వెంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపిన ప్రతిపాదనలను మేరకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో ఆలయ అభివృద్ధి కొరకు సుమారు 48 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలను తీసుకెళ్లారు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి స్పందించి వచ్చే ఏడాది బడ్జెట్‌లో నిధులు కేటాయించేందుకు ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్సి కొండారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారుల దాడులు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పలు రసాయనిక ఎరువుల దుకాణాల్లో బుధవారం విజిలెన్స్‌అండ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎరువులను బ్లాక్‌మార్కెట్‌కు తరలిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నతరుణంలో ఈ దాడులు నిర్వహించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏవో కె.వేణుగోపాల్, సిఐ షేక్ సుభాని, వారి సిబ్బంది ఈ తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో రికార్డులను, ఎరువుల నిల్వలను వారు నిశితంగా పరిశీలించారు. అన్నీ సక్రమంగానే ఉన్నాయని అభిప్రాయపడ్డారు. దుకాణాదారులు ఎరువులను అక్రమంగా నిల్వచేసి కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలుంటాయని వారు హెచ్చరించారు. ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.


### కళాకారులను నిర్లక్ష్యం చేయకుండా..

# సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రంగస్థల, జానపద, పండిరిభజనల, తోలుబొమ్మలాటల, వీధిబాగవతంల కళాకారుల సంక్షేమాన్ని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వమైనా తగు చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయాలని ఆత్మకూరు ప్రాంతంలోని కళాకారులసంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. గత ప్రభుత్వం వద్ద ఎంతగా మొరపెట్టుకున్నా వృద్ధకళాకారులకు పెన్షన్లు, ఆర్టీసీబస్సుల్లో రాయితీ, కళాకారులకు గుర్తింపు కార్డుల మంజూరు, దేవాలయాల్లో, ఆధ్యాత్మిక కేంద్రాల్లో ప్రదర్శనలకు అవకాశం ఇవ్వకపోగా రంగస్థల వృత్తికళాకారులకు బ్రతుకుదెరువుగా ఉన్న చింతామణి నాటక ప్రదర్శనను నిషేధించారని వారు ఆవేదనతో తెలిపారు. గతంలో 15సంవత్సరాల క్రితం నెల్లూరు జిల్లాలో 560మందికి మాత్రమే వృద్ధకళాకారుల పెన్షన్ మంజూరు చేశారని, అనంతరం ఎంతగా మొరపెట్టుకున్నా 60సంవత్సరాలు దాటిన అర్హులు వందలాదిమంది ఉన్నా వారికి పెన్షన్ మంజూరు చేయలేదన్నారు. చింతామణినాటక ప్రదర్శనపై విధించిన నిషేధం రద్దుచేయాలని అరిచిగీపెట్టినా గత ప్రభుత్వం ఏమాత్రం పట్టిచుకొనకుండా పెడచెవినపెట్టిందన్నారు. కళాకారులకు గుర్తింపుకార్డులంటూ దరఖాస్తున్న స్వీకరించిన గత ప్రభుత్వం కార్డులివ్వనేలేదన్నారు. వయసుమీరిన అర్హులైన కళాకారులకు పెన్షన్లు మంజూరుచేయాలన్నా జిల్లా పౌరసంబంధాలశాఖకు దరఖాస్తులు చేసే అవకాశం కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని వారు ఆవేదనతో తెలిపారు. గుర్తింపు కార్డులుంటే ఏదేని ప్రదర్శనలకు వెళ్ళే సమయంలో ఎవరూ అడ్డుకొనకుండా ఉంటుందని భావించినా ఆకార్డులు ఇవ్వలేదన్నారు. ప్రదర్శనలకోసం వివిధ ప్రాంతాలకు ప్రయాణాలు చేయాల్సి ఉన్నందున ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఇవ్వాలని కూడా కోరినా పట్టించుకోలేదన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా కళాకారుల వృత్తి ప్రాధాన్యతగా అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, అందరు కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలని, ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఇవ్వాలని, కళాప్రదర్శనలే వృత్తిగా నమ్ముకొని సరైన అవకాశాలు లేక ఇబ్బందిపడుతున్నందున కళాకారుల ప్రదర్శనలకు దేవాలయాలు, ధార్మికసంస్థల్లో అవకాశం కల్పించాలని వారు నేటి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తామూ ప్రజలమేనని, ఓటర్లమేనని, తాము కూడా ప్రజాప్రతినిధులను ఎన్నుకున్నామని, అన్నివర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్న ప్రభుత్వం కళాకారులను కూడా ఆదుకోవాలని, తమ సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు.

# టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించాలి : డీఎం అండ్ హెచ్ఓ






**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని పిహెచ్‌సి పరిధిలో టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన పరీక్షలను చెయ్యాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత తెలిపారు. బుధవారం జిల్లా కార్యాలయంలో నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి ఆధ్వర్యంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ డాక్టర్ పి.నితీష్ రామ్ జిల్లాలో ఉన్న అందరూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ రివ్యూ మీటింగ్‌లో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ డాక్టర్ పి.నితీష్ రామ్ మాట్లాడుతూ.. ఇంటెన్సిఫైడ్ టీబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మొత్తాన్ని స్క్రీన్ చేసి నిశ్చయ పోర్టల్ లో ఎన్రోల్మెంట్ చేయాలని ఎవరికైతే సింటమ్స్ ఉంటాయో వారందరికీ కఫం పరీక్షలు చేయాలని, ఎవరికైతే సింటమ్స్ ఉండవో వారందరికీ చాతి పరీక్షలు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా నెల్లూరు రూరల్ టీబీ యూనిట్ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించి టీబీ పేషెంట్లకు అందుతున్న చికిత్స విధానం, సేవల గురించి నేరుగా టిబి పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. పైన పేర్కొన్న కార్యక్రమంలో నెల్లూరు జిల్లా డిస్టిక్ కోఆర్డినేటర్ జి.విజయకుమార్, డిస్టిక్ పిఎండిటి అండ్ టిబి హెచ్‌ఐవి కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్, వేణు, శోభారాణి, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# కాకాణితో భూమన భేటీ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని డైకాస్ రోడ్డులో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నల్లపరెడ్డి రజిత్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి బుధవారం వారితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు పార్టీ విషయాలను గురించి వారు చర్చించుకున్నారు.

## అధిక మోతాదులో యూరియా అనర్ధదాయకం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** పంటల సాగులో అధిక మోతాదులో యూరియా వినియోగించడం అనర్ధదాయకమని జలదంకి మండల వ్యవసాయ అధికారిని శ్రీవాణి తెలిపారు. మండలంలోని చోడవరం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా అధికమోతాదులో వినియోగిస్తే సాగుబడి ఖర్చులు పెరగడంతోపాటు దిగుబడులు దిగుబడులు తగ్గుతాయన్నారు. నేల నీరు భూమి వాతావరణం కాలుష్యం కానీ వ్యవసాయం ప్రకృతి వ్యవసాయం అన్నారు. రైతన్నలంతా ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శేషగిరి, విఏఏ వంశీ, రైతులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ గంజాయి కేసులో వ్యక్తి అరెస్ట్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** పెద్దపంజాణి పోలీసు స్టేషన్ పరిధిలో క్రైమ్ నెంబర్ 88/2025లో చౌడేపల్లి మండలం, రాజులూరు గ్రామానికి చెందిన రెడ్డప్ప కుమారుడు గోవర్ధన్ అనే ఎ2 ముద్దాయిను బుధవారం పెద్దపంజాణి మండలం కోగిలేరు క్రాస్ వద్ద అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు పెద్దపంజాణి ఎస్సై ధనుంజయ రెడ్డి తెలిపారు. కాగా ఇదే కేసులో గౌనివారిపల్లి గ్రామానికి చెందిన సాతుపాటి సుమతిని అరెస్టు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి అక్రమంగా తరలించడం, అమ్మకం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అంద్ర మధుబాబు (ఎన్ఆర్ఐ)

## ఆస్ట్రేలియా నిధులతో అభివృద్ధి కార్యక్రమం

**పూతలపట్టు, మేజర్‌న్యూస్ :** పూతలపట్టు మం డలం, పోటుకనుమ గ్రామ పంచాయతీ నందు గల పోటుక నుమ చెరువుకు నీళ్లు వచ్చేలా కాలువ పూడికతీత కార్యక్రమం ఈ రోజు ప్రారంభించారు. ఈ పనికి అయ్యే నిధులు మొత్తం పోటుకనుమ గ్రామానికి చెందిన యన్ ఆర్ఐ అంద్ర మధుబాబు సమకూరుస్తున్నారు. వారికి పోటుకనుమ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పేటమిట్ట గ్రామ సర్పంచ్ రాధాకృష్ణ, చెరువు కమిటీ చైర్మన్ యువరాజులు నాయుడు, మాజీ చెరువు కమిటీ చైర్మన్ అంద్ర చంద్రబాబు నాయుడు, మాజీ గ్రామ కమిటీ అధ్యచ్చులు నటరాజులు నాయుడు, మాజీ ఎస్ సి సెల్ అధ్యక్షులు సుబ్బరాజులు, వీ ఆర్ ఓ నాగేంద్ర, లక్ష్మీపతి నాయుడు, ఆంజనేయులు నాయుడు, రాజేంద్ర నాయుడు, చెంగల్ రాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.


# శిధిల భవనంలో తహాశిల్దారు కార్యాలయం


శిధిల భవనంలో తహాశిల్దారు కార్యాలయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** శిధిలమైన భవనంలో ఆత్మకూరు తహాశిల్దారు కార్యాలయం కొనసాగుతుండగా వర్షాలు ఆరంభం కావడంతో అటు అధికారులు, సిబ్బంది, ఇటు ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఆత్మకూరులో అనేక భవనాలు నిర్మాణంలో అర్ధాంతరంగా నిలిచిపోవడం, వాటిని గురించి పట్టించుకొనకపోతుండడం పరిపాటిగా ఉండగా అత్యంత ప్రాధాన్యత కలిగిన మండల రెవిన్యూకార్యాలయ భవనం దశాబ్ధం దాటినా నిర్మాణం పూర్తికాకుండా దర్శనమిస్తుండడం గమనార్హం. ఒకటికాదు, రెండు కాదు ఏకంగా 13సంవత్సరాల క్రితం శంఖుస్ధాపన గావించబడి పనులు ప్రారంభమై శ్లాబ్‌లెవల్‌కు చేరగా ఈనాటికీ పూర్తికాకుండా అదేపరిస్థితి కొనసాగుతోంది. ప్రస్తుతం తహాశిల్దారు కార్యాలయం కొనసాగుతున్న

## వర్షాలకు ఆందోళనలో అధికారులు, జనాలు

బ్రిటిష్‌కాలంనాటి భవనం శిధిలావస్థకు చేరుకోగా వర్షాలకు ఉరుస్తుండడంతో అధికారులు, సిబ్బంది ఇబ్బంది పడుతుండడంతోపాటు రికార్డులు తడిచిపోతాయనే ఆందోళనతో కొనసాగుతున్నారు. భవన పైకప్పుకు తార్పాలిన్ పట్టలు కప్పుకొని కాలం వెళ్ళబుచ్చుతున్నారు. 2012లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులు ఆత్మకూరు శాసనసభ్యులుగా ప్రాతినిద్యం వహిస్తూ దాదాపు 2500కోట్ల రూపాయల నిధులు సాధించి అనేక రోడ్లు, భవనాలు, సంస్థలు, వంతెనలు తదితరాలను సాధించారు. అందులోభాగంగా ఆత్మకూరు మండల రెవిన్యూకార్యాలయ ఆవరణలో తహాశిల్దారు కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, సబ్‌ట్రెజరీ భవనాల నిర్మాణాలకు 3కోట్ల రూపాయలను ఆనం రామనారాయణరెడ్డి మంజూరు చేయించి అప్పటి రెవిన్యూమంత్రి ఎన్.రఘువీరారెడ్డిని రప్పించి శంఖుస్థాపనలు గావించారు. కాగా ట్రెజరీ కార్యాలయం తమ శాఖనిధులు సాధించుకొని భవనం నిర్మించుకొని శిధిలమైన భవనం నుండి నూతన భవనంలోకి మారారు. రెవిన్యూ డివిజన్ కార్యాలయ భవనం నిర్మాణం నిలిచిపోయిఉండగా ఏడాదిన్నర క్రితం అప్పటి కలెక్టర్ చొరవతీసుకొని పనులు పూర్తిచేయించి ప్రారంభోత్సవం గావించి ఆర్డీవో కార్యాలయాన్ని నూతన భవనంలోకి తరలించారు. ఇక తహాశిల్దారు కార్యాలయ భవనం మాత్రం అలాగే శ్లాబ్‌లెవల్‌లో దర్శనమిస్తోంది. అయితే ఈ ఈదపా మళ్ళీ ఆత్మకూరు శాసనసభ్యులుగా ఆనం రామనారాయణరెడ్డి విజయం

నిర్మాణంలో దశాబ్దం దాటిన నూతన భవనం


సాధించడం, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిగా కొనసాగుతుండడం జరగ్గా ఆయన ఈ భవనాన్ని పరిశీలించి తాను ఆనాడు మంజూరుచేయించి ఇంకా పూర్తికాకపోవడం బాధాకరమని పేర్కొంటూ పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కానీ ఇంకా సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కానరావడం లేదు. వర్షాకాలంలో అధికారులు, సిబ్బంది తీవ్రంగా ఇబ్బందిపడుతూ ఆందోళన చెందుతున్న పరిస్థితిని గమనించి ఇప్పటికైనా ఈ భవనం నిర్మాణం పూర్తిచేయాలని, రామనారాయణరెడ్డి ఎంతో శ్రద్ధతో నిధులు సాధించిన భవనాన్ని పూర్తిచేసి ఆయన సంకల్పానికి సార్ధకత చేకూర్చాలని సర్వత్రా కోరుతున్నారు.

# ప్రజలకు నరకయాతనగా నల్లపురెడ్డిపల్లి రోడ్డు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో నల్లపురెడ్డిపల్లిరోడ్డుగా పిలువబడే మూడు గ్రామాల రహదారి దశాబ్దకాలంగా ప్రజలకు నరకం చూపుతోంది. ఈరోడ్డు అడుగడుగునా పెద్ద గుంటలు పడి తీవ్ర అసౌకర్యంగా ఉంది. కనుపూరుపల్లి, మురుగుళ్ళ, నల్లపురెడ్డిపల్లి గ్రామాల ప్రజలు ఈరోడ్డు పై ప్రయాణం చేయడం అత్యంత ఇబ్బందికరంగా ఉంటోంది. ఈమూడు గ్రామాల వారు దశాబ్దకాలంగా తమ వేదనను వినిపిస్తూనే ఉన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు తమ అవస్థలు వివరిస్తూనే ఉన్నారు. కాగా రెండేళ్ళక్రితం ఈరోడ్డుకు మరమ్మత్తులు అంటూ జెసిబితో రోడ్డును పెకటించారు. దాంతో గుంటలకాస్తా తీవ్రమై మరింత ఇబ్బందికరంగా మారింది. ద్విచక్రవాహనకారులు మరింతగా ఇబ్బందిపడుతున్నారు. ఆమార్గంలో బస్ లేకపోగా ఆటోలు అధికంగా నడుస్తుంటాయి. ఆటోల డ్రైవర్లు, అందులో పయనించే ప్రయాణీకుల అవస్థలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. ఎన్నికల సమయంలో ఆగ్రామాలకు ఏ ప్రతినిధి వచ్చినా తమ రోడ్డు దుస్థితి, తమ అవస్థలు వివరిస్తూనే ఉన్నారు. ఆసమయంలో వారు హామీలివ్వడమే తప్ప రోడ్డుకు మరమ్మత్తులు మాత్రం చేయడంలేదు. దాంతో ఎంతకాలం తమ



అవస్థలు అని వారు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధిప్రదాతగా నాడు-నేడు పేరుగాంచిన రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈరోడ్డుపై కాస్తంత దృష్టిసారిస్తే తమ సమస్యలు వెంటనే తొలగిపోతాయని, ఆయన వెంటనే శ్రద్ధచూపాలని మురుగుళ్ళ, కనుపూరుపల్లి, నల్లపురెడ్డిపల్లి గ్రామాలవారు, ఆమార్గాన వెళ్ళే ఇతర ప్రాంతాలవారు కోరుతున్నారు.

# బీసీ కాలనీలో సీసీ రోడ్డుకు భూమి పూజ




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో ఉపాధి హామీ పథకం ద్వారాపది లక్షల రూపాయల వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. మండల దేశం కన్వీనర్ గూడా నర్సారెడ్డి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు కాలనీలోని ట్రాక్టర్ రాముడు ఇంటి వద్ద నుండి రామా లయం వెనుక వైపు ఆదెమ్మ నివాసం వద్దకు సుమారు 260మీటర్లు రోడ్డు ఏర్పాటు అవు తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గం లోని ప్రతి గ్రామపంచాయతీలో నిర్మాణం చేయా లన్న సంకల్పంతో కోట్లాది రూపాయల నిధులను ఇప్పటికే మంజూరు చేయించి అనేక ప్రాంతాలలో సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ముఖ్యంగా వింజమూరు బీసీ కాలనీలో గత దశాబ్దాలుగా సిసి రోడ్లు లేక ఆ ప్రాంతవాసులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వర్షాకాలం వస్తే మోకాటి లోతు నీటిలో నడవాల్సిన పరిస్థితి ఉండేదని నేడు బిసి రోడ్లనిర్మాణంతో ఆ ప్రాంత వాసులకు సమస్య లేకుండా పోయిందని ఆయన తెలిపారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యేతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ తిరుమలయ్య ఇంజనీరింగ్ సహాయ కులు మహిమ రెడ్డి గాలి శేషయ్య తాళ్లూరి మాధవ తాళ్లూరు రమణయ్య కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : బీటీఏ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బహుజనటీచర్స్‌అసోసియేషన్ (బిటిఏ) జిల్లా ప్రధానకార్యదర్శి మాస ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం బిటిఏ నాయకులు ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, కరటంపాడు, మహి మలూరు క్లస్టర్ల పరిధిలోని పాఠశాలల్లో తమ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. అనేకమంది ఉపాధ్యాయులను యూనియన్‌లో సభ్యులుగా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ ప్రసంగిస్తూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. వెంటనే ఉపాధ్యాయులకు రావాల్సిన డిఏ బకా యిలు విడుదల చేయాలని, ఐఆర్‌ను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే బకాయిలు విడుదల చేయాలని, ఆన్‌లైన్ యాప్‌ల బెడదను ఉపాధ్యాయులకు తగ్గించి వారిని బోధనకే పరిమితం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ఉరిత్రాడుగా ఉన్న జివో77ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. జిల్లా బిటిఏ నాయకులు శంకరయ్య, రాజశేఖర్, ఆత్మకూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు కొండయ్య, ప్రసాద్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం గుడిలో చోరీ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని అన్నవరం గ్రామంలో వెలసియున్న వీరబ్రహ్మేంద్రస్వామి గుడిలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. ఈ ఘటనలో అమ్మవారి మంగళ సూత్రాలు, నల్లపూసల గొలుసు దొంగలు తీసుకెళ్లారు. బుధవారం ఉదయం పూజారి మైకు పెట్టేందుకు వెళ్లగా గుడి తాళం పగలకొట్టడాన్ని గమనించి, చుట్టూ పక్కల వారిని కేకలు వేయగా చోరీ జరిగినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న జలదంకి ఎస్ ఐ లథీఫున్నిస సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మోడీ శంకుస్థాపన స్థలంలో విశ్వకర్మ యజ్ఞం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 22 అక్టోబర్ 2015న అమరావతిలోని ఉద్దండిరాయునపాలెంలో రాజధాని కోసం శంకుస్థాపన చేయడం జరిగిందని ఆ స్థలంలో విశ్వకర్మ యజ్ఞం చేయనున్నట్లు బీజేపీ నేతలు పేర్కొన్నారు. బుధవారం కరపత్రం విడుదల సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. శంకుస్థాపన దశలో ఉండగానే 2019 లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తిగా రాజధాని విస్మరించడం చేయడం జరిగిందన్నారు. 2024 కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మరల రాజధాని నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని, దీనిలో భాగంగా 17 సెప్టెంబర్ 2025 విశ్వకర్మ జయంతి, భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఎటువంటి ఆటంకాలు కలగకుండా రాజధాని నిర్మాణము త్వరితిగతిన పూర్తి కావాలని ఉద్దండి రాయునిపాలెంలో విశ్వకర్మ జయంతి యజ్ఞోత్సవం భారత ప్రధాని నరేంద్రమోడీ గోత్ర నామాలతో యజ్ఞోత్సవం చేయడం జరుగుతుందన్నారు.




రాష్ట్ర మొత్తం మీద సృష్టి విశ్వకర్మ జయంతి యజ్ఞోత్సవ సందర్భంగాబుధవారం నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేకల హనుమంతరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి తిరువూరు బుచ్చిరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సురేంద్ర రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్, కర్నాటి ఆంజనేయ రెడ్డి, కమల, సీనియర్ నాయకులు రాజేశ్వరమ్మ, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు, సేవా పట్వాడ్ జిల్లా కన్వీనర్ శ్రీనాథ్, కో కన్వీనర్లు వెంకటేశ్వర్లు, రావూరు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫణి రాజు, చంద్రశేఖర్, అంకయ్య ఆచారి, జిల్లా మీడియా ఇన్‌చార్జ్ చిన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ఎంత అడ్డుకున్నా.. అన్నదాత పోరు విజయవంతం

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి వెల్లడి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అన్నదాత పోరు కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసిన వైసీపీ కార్యకర్తలు, రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చి అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేసి రైతుకు ధైర్యానిచ్చారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గడిచిన ఐదేళ్ల కాలంలో తెలుగుదేశం పార్టీ ఘోర పరాజయం పాలై చంద్రబాబు నాయుడు నాలుగు సంవత్సరాలు అడ్రస్ లేకుండా పోయి చివరి ఏడాది మాత్రమే ఎన్నికల స్టంట్‌గా ప్రజలకు కనిపించారని తెలిపారు. అధికారం లేకపోయినా వైయస్ జగన్మోహన్ రెడ్డి మొట్ట మొదటి రోజు నుంచి ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా ఉంటూ సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిస్తుండడంతో జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు నెల్లూరు జిల్లాలో ప్రజల పక్షాన నిలబడి వైఎస్ఆర్సిపి అనేక పోరాటాలు జరిపి విజయవంతం చేస్తూ వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా దొరక్క, పండించే పంటకు గిట్టుబాటు ధర లేక, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో లేక అనేక సమస్యలతో ఈరోజు రైతు సతమతమవుతున్నాడన్నారు. రైతు సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా నిన్నటి రోజున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెల్లూరులో చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమాన్ని.. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ప్రతి ఒక్కరు ముందుకొచ్చి విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. నెల్లూరు జిల్లాలో మొదటినుంచి వైఎస్ఆర్సిపి పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని పార్టీ క్యాడర్ ఉత్సాహంగా ముందుకొచ్చి విజయవంతం చేస్తుందని తెలిపారు. అయితే అన్నదాత పోరు కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు శతవిధాల ప్రయత్నాలు చేశారని అన్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, రైతుల ఇళ్లకు వెళ్లి నోటీసులు ఇచ్చి వారెవ్వరు అన్నదాత పోరు పాల్గొనకూడదని ఆదేశాలు ఇవ్వడం చూస్తుంటే ప్రభుత్వం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తుందో అర్థం అవుతుందన్నారు. హౌస్ అరెస్టులు చేయడం బారికేడ్లు పెట్టి కార్యకర్తలను అడ్డుకోవడం ఇవన్నీ చేసినప్పటికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నదాత పోరు కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లాలో విజయవంతం చేసిందని తెలిపారు. రైతన్నల ప్రభుత్వంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి పాలనను, వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనను చెప్పుకోవచ్చు అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్తు, జలయజ్ఞం కార్యక్రమాన్ని చేపట్టి అనేక సాగునీటి ప్రాజెక్టులు తీసుకువస్తే వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు బాసటగా రైతు భరోసా కేంద్రాలు, రైతు భరోసా సహాయం అందించి రైతులకు చేదోడు వాదోడుగా నిలిచారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వంలో రైతు అనేక ఇబ్బందులు పడుతూ కన్నీరు పెట్టుకుంటున్నారని తెలిపారు. చంద్రబాబు అధికారంలో ఉన్న.. 2014-2019 కాలంలో అతివృష్టి అనావృష్టి పరిస్థితులతో రైతులు ఎంతో నష్టపోయారని ప్రస్తుతం చంద్రబాబు పాలనలో రైతులకు యూరియా అందక పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతు పంటను నష్టానికి అమ్ముకుంటూ ఎకరాకు 15 నుంచి 25వేల రూపాయలు నష్టపోతున్నాడని తెలిపారు. ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల మూలంగా ఏ ఒక్క రైతు కూడా సంతోషంగా లేరని అన్నారు. రైతులకు అండగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు చేపడుతున్న.. కార్యక్రమాలతో ప్రజల్లో ఒక ధైర్యం ఏర్పడడమే కాకుండా చంద్రబాబు నాయుడు మెడలు వంచి ఏ పనైనా జగన్మోహన్ రెడ్డి చేయించగలరు అని నమ్మకం ప్రజల్లో కలుగుతుందన్నారు. భవిష్యత్తులో కూడా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుందని తెలిపారు.

# అభివృద్ధి పనులు పరిశీలించిన కమిషనర్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక రామలింగాపురం అండర్ బ్రిడ్జి ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలోపు నాణ్యతతో పూర్తిచేసి మార్గాన్ని ప్రజా రవాణాకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ, నగరపాలక సంస్థ ఎస్ఈ రామ్మోహన్ రావు, ఈఈ శేషగిరిరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

# పన్ను వసూలు చేశారు.!

- పైపులైను పగిలితే పట్టించుకోరు !
- దుర్గంధంలో కంపసముద్రం ఎగవూరు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కంప సముద్రం ఎగవూరులో పైపులైను పగిలి రోజులు గడుస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో దుఃఖంగా భరితంగా మారింది. గ్రామంలో పంచాయతీ అధికారులు పన్ను వసూలు చేసినప్పటికీ గ్రామంలోని సమస్యను మాత్రం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఇంటికి వెయ్యి రూపాయలు చొప్పున పన్ను వసూలు చేశారని, కనీసం పైపులైను పగిలితే పట్టించుకునే దాఖలాలు లేవని వాపోతున్నారు. పైపులైన్ పగిలిపోవడం వల్ల వీధిలోకి నీరు చేరి నిల్వ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ మురుగు నీటిపై క్రిమి కీటకాలు దోమలు వాలి పలు వ్యాధులకు గురవుతున్నామని ఆరోపిస్తున్నారు. ప్రస్తుత సీజన్లో దొరకాండం వల్ల విష జ్వరాల బారిన కూడా పడాల్సిన పరిస్థితి నెలకొందని వాపోక తప్పడం లేదు. ఈ పరిస్థితిని అధికారులకు తెలిపినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకపోవడంతో వ్యాధులు బారిన పడక తప్పడం లేదంటున్నారు. అందువలన సంబంధిత అధికారులు పట్టించుకోని వెంటనే పైపులైనుకు మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## 19వ మాలధారణ దీక్షా కార్యక్రమం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలోని శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో 2025 శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం ఉదయం 9 గంటలకు 19వ అర్ధ మండలి మాలధారణ దీక్ష కార్యక్రమం ప్రారంభమైంది. ఈ దీక్ష 21 రోజుల పాటు కొనసాగుతుందని ఆలయ అధికారులు తెలిపారు. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి సేవాసమితి అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి మరియు భక్త బృందం ఈ మాలధారణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భక్తులు అక్టోబర్ 1వ తేదీ బుధవారం నాడు ఇరుముడి కార్యక్రమాలలో పాల్గొనవచ్చు. ఈ కార్యక్రమాలన్నీ ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి అయిన కోవూరు జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో జరుగుతాయని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.